
శ్యామ్‌రావుకు నివాళులర్పిస్తున్న దయాకర్‌రావు

గుండెపోటుతో ఇద్దరి మృతి

బీఆర్ఎస్ మండల నాయకుడి కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి, నవంబర్ 20: మండలంలో గుండెపోటుతో ఇద్దరు మృతి చెందారు. కొండూరుకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మండల నాయకుడు పోల్నేని శ్యామ్‌రావు బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గ్రామానికి చేరుకొని శ్యామ్‌రావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుడిపూడి గోపాల్‌రావు, మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, కర్ర రవీందర్‌రెడ్డి, ఎండీ నయీం, పూస మధు, కోదాటి దయాకర్‌రావు, సత్యనారాయణరావు, సోమేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, వెంకన్న, పురుషోత్తం, బద్దం వేణుగోపాల్‌రెడి, రాజు ఉన్నారు. అలాగే, రాయపర్తిలోని రజక కాలనీకి చెందిన మచ్చ ఆండాలు(60) గుండెపోటుతో మృతి చెందింది.

కేసీఆర్‌ను విమర్శించే స్థాయి రేవంత్‌కు లేదు

డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్

మాట్లాడుతున్న రిజ్వానా మసూద్

మట్టెవాడ, నవంబర్ 20: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతసేపు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌ను విమర్శిస్తూ దిగజారు రాజకీయాలు చేస్తున్నాడని, నోరు అదుపులో పెట్టుకోకుంటే తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్ హెచ్చరించారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. హనుమకొండలో మంగళవారం జరిగిన ఇందిరాశక్తి మహోత్సవంలో సీఎం పాల్గొని తన స్థాయిని మరిచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై చేసిన దూషణలను చూస్తుంటే తెలంగాణ ప్రజలు అసహించుకుంటున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సయ్యద్ మసూద్, నీలం నవీన్ పాల్గొన్నారు.

కోట్లు ఖర్చుపెట్టినా ఆరోగ్యాన్ని కొనలేం

మాట్లాడుతున్న ఆర్టీసీ డీఎం ప్రసూనలక్ష్మి

నర్సంపేట, నవంబర్ 20: కోట్లు ఖర్చుపెట్టినా ఆరోగ్యాన్ని కొనలేమని నర్సంపేట ఆర్టీసీ డీఎం ప్రసూనలక్ష్మి అన్నారు. నర్సంపేట ఆర్టీసీ డిపోలో బుధవారం ఉద్యోగులు, కార్మికుల జీవిత భాగస్వాముల కోసం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం బాగుంటేనే కుటుంబం బాగుంటుందన్నారు. ఆర్టీసీ కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో ఎండీ సజ్జనార్ హెల్త్ క్యాంపునకు శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవాని, అసిస్టెంట్ ఇంజినీర్ ప్రభాకర్, సూపర్‌వైజర్ డీఎస్ నారాయణ, ఎంప్లాయీస్ వెల్ఫేర్ బోర్డు మెంబర్లు శశిధర్, సాంబయ్య, సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

WANTED HOSPITAL STAFF

★Operation Theater Boys, Medical Shop Assts. & Computer Operators/Administrators /Supervisors Required Cont: Guardian Hospital, Mulugu 'X' Road, Wgl. 12 to 2 pm
NTW-450

CHANGE OF NAME

★ I, SANTOSH JOSHI R/o H.No. 5-9-58, Lashkar Bazar, Hanamkonda, Hanumakonda Dist. TG, Have Changed my name from SANTOSH BAI JOSHI To SANTOSH JOSHI and Solemnly Declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసింది గా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

I, KUNDURU LAXMI R/o H.No. 2-219/1, Nehru Nagar, Madikonda, Kazipet Mandal, Hanumakonda Dist TG, Have Changed my name from KUNDURU SRILAXMI To KUNDURU LAXMI and Solemnly Declare.

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

తూకంలో పారపాట్లకు తావుండొద్దు

- ప్యాడీ క్లీనర్‌లో ధాన్యాన్ని శుభ్రం చేయాలి
- రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు
- కలెక్టర్ సత్య శారద

వర్ధన్నపేట: ప్యాడీ క్లీనర్‌తో ధాన్యాన్ని శుభ్రం చేస్తున్న రైతుతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద

వర్ధన్నపేట, నవంబర్ 20: ధాన్యం తూకంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని కలెక్టర్ సత్య శారద నిర్వాహకులకు సూచించారు. ఇల్లంద వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. తూకం వేయడంలో జాప్యం చేస్తున్నారని పలువురు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడి ధాన్యాన్ని తప్పకుండా ప్యాడీ క్లీనర్‌లో శుభ్రం చేసిన వెంటనే తూకం వేయించాలని సూచించారు. అంతేకాకుండా నిబంధనల మేరకే బస్తాలను తూకం వేయాలే తప్ప ఎక్కువ వేసి రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు. అలాగే, సన్న రకం ధాన్యానికి రూ. 2320 మద్దతు ధరతోపాటు రూ. 500 బోనస్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతులు విధిగా ధాన్యాన్ని తాలు, రాళ్లు, వ్యర్థాలు లేకుండా ప్యాడీ క్లీనర్లతో శుభ్రం చేయాలని సూచించారు. కేంద్రాల వద్ద వసతులు కల్పించాలని ఆదేశించారు. తూకం వేసిన బస్తాలను వెంటనే కేటాయించిన మిల్లులకు తరలించాలన్నారు. హమాలీలు కూడా రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు. కలెక్టర్ వెంట మార్కెటింగ్ అధికారి సురేఖ, డీఏవో అనురాధ, సివిల్ సప్లయ్ మేనేజర్ సంధ్యారాణి, డీసీవో నీరజ ఉన్నారు.

పత్తి కాంటాలను వేగవంతం చేయాలి

రాయపర్తి: మండలంలో నిర్వహిస్తున్న సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో పత్తి కాంటాలను వేగవంతం చేయాలని కలెక్టర్ సత్యశారద ఆదేశించారు. బుధవారం రాత్రి ఆమె మండలంలోని మొరిపిరాల, మైలారం పరిధిలోని హరిచందన, శ్రీభాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్‌ల్లో నిర్వహిస్తున్న పత్తి కొనుగోళ్లను ఆమె తనిఖీ చేశారు. నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పత్తికి మద్దతు ధర అందించేలా నిర్వాహకులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె పత్తి నాణ్యతను పరిశీలించారు.

కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి సురేఖ, డీఏవో అనురాధ, సివిల్ సప్లయ్ మేనేజర్ సంధ్యారాణి, డీసీవో నీరజ పాల్గొన్నారు.

అంకితభావంతో పని చేయాలి

ఖిలావరంగల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించేందుకు మండల ప్రత్యేక అధికారులు అంకితభావంతో పని చేయాలని కలెక్టర్ సత్య శారద అన్నారు. కలెక్టరేట్‌లో ఆమె ధాన్యం, పత్తి కొనుగోళ్లు, కుటుంబ సర్వే పురోగతిపై మండల ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. మండల ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన మండలాల్లోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లు నిర్దేశిత గడువులోగా సజావుగా జరిగేలా నిత్యం పర్యవేక్షించాలన్నారు. జిల్లావ్యాప్తంగా 70 శాతం సర్వే పూర్తి చేసినట్లు చెప్పారు. సమీక్షలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, సీపవో గోవిందరాజన్ పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

తాగునీటి సమస్యపై మహిళల కన్నెర్ర

కరీమాబాద్, నవంబర్ 20: తాగునీటి కష్టాలు తీర్చాలని డిమాండ్ చేస్తూ ఖాళీ బిందెలతో బుధవారం లక్ష్మీనగర్‌లోని యాదవనగర్‌కు చెందిన మహిళలు రోడ్డుపై నిరసన తెలిపారు. రెండు నెలలుగా తాగునీరు రాక ఇబ్బంది పడుతున్నామని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కార్పొరేషన్ అధికారులు స్పందించాలని కోరారు.

క్రీడాపోటీలను జయప్రదం చేయాలి

గిర్మాజీపేట, నవంబర్ 20: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఓసిటీ గ్రౌండ్‌లో దివ్యాంగులకు నిర్వహించనున్న క్రీడా పోటీల్లో దివ్యాంగులు పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి రాజమణి ఒక ప్రకటనలో కోరారు. సీనియర్స్, జూనియర్స్‌కు వేర్వేరుగా పోటీలు ఉంటాయని, ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. దివ్యాంగులందరూ రేపు ఉదయం 8 గంటల్లోగా హాజరు కావాలని డీడబ్ల్యూవో కోరారు.

అయ్యప్ప ఆలయంలో భక్తుల పూజలు

నర్సంపేట, నవంబర్ 20: నర్సంపేటలోని అయ్యప్ప ఆలయంలో బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప మాలధారులు పెద్ద ఎత్తున హాజరు కాగా దాతలు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సైప సురేశ్, కార్యదర్శి చింతల కమలాకర్‌రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖర్, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, శ్రీరాముల శంకరయ్య, రాజశేఖర్, బండారుపల్లి చెంచారావు, శ్రీరాం కిరణ్, పాలకుర్తి శ్రీనివాస్, వజినెపల్లి శ్రీను, దొడ్డ వేణు, శ్రీరాముల కార్తీక్, భరత్, కాట రఘు, దేశీరాము, శ్రీధర్, మర్రి రాజు పాల్గొన్నారు.

సఖీ సేవలపై అవగాహన

చెన్నారావుపేట, నవంబర్ 20: వరంగల్‌లోని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మండలంలోని హెల్త్‌సెంటర్ వద్ద బుధవారం అమీనాబాద్, చెన్నారావుపేట గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులకు సఖీ సెంటర్ సేవలపై అవగాహన కల్పించినట్లు సఖీ సెంటర్ వర్కర్స్ తిరుమల, స్వప్న తెలిపారు. ఆపద సమయంలో హెల్ప్‌లైన్ నంబర్ 181కి కాల్ చేస్తే సహాయం అందిస్తారన్నారు.

నేడు మండలస్థాయి పోటీలు

నెక్కొండ, నవంబర్ 20: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి మండలస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను గురువారం మండలకేంద్రంలో నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్, జేవీవీ జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్ తెలిపారు. గౌతమి విద్యానికేతన్ హైస్కూల్‌లో జరగనున్న పోటీలకు ఉదయం 10 గంటల్లోగా రావాలని కోరారు.

నల్లబెల్లిలో పశువైద్య శిబిరం

సంగెం, నవంబర్ 20: మండలంలోని నల్లబెల్లిలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వి.రాజు 76 పశువులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ అనిల్, గోపాల మిత్రలు బోగి కమలాకర్, బాబు, వీరేశం, గ్రామంలోని పాడి రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

పోచమ్మమైదాన్, నవంబర్ 20: విద్యార్థులు కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని ఇన్నర్‌వీల్ క్లబ్ వ్యవస్థాపకురాలు నేరెళ్ల శోభావతి అన్నారు. వరంగల్ కొత్తవాడలోని ఇన్నర్‌వీల్ క్లబ్ తరపున ఎల్‌బీనగర్‌లోని ప్రభుత్వ చార్‌బౌళి పాఠశాల పదో తరగతి విద్యార్థులకు బుధవారం ఆల్ ఇన్ వన్ బుక్స్‌ను పంపిణీ చేశారు.

అక్రమ నిర్మాణాలను తొలగించాలని వినతి

పోచమ్మమైదాన్, నవంబర్ 20: వరంగల్‌లోని శ్రీగోవింరాజ స్వామి దేవస్థానం సర్వే నంబర్ 15లో అక్రమ నిర్మాణాల తొలగింపు, అక్రమ కట్టడాలను నివారించాలని కోరుతూ అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి, కమిటీ సభ్యుడు గొంతి మోహన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి సన్మానించారు.

వనభోజనాలను జయప్రదం చేయాలి

గిర్మాజీపేట, నవంబర్ 20: కార్తిక మాస పద్మశాలీల వనభోజనాల కార్యక్రమాన్ని ఆదివారం ఖిలావరంగల్ వాకర్స్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు పద్మశాలీ సంఘం సభ్యులు తెలిపారు. బుధవారం ఆడెపు రవీందర్ అధ్యక్షతన వాకర్స్ గ్రౌండ్‌లో వనభోజన నిర్వహణ కోసం సమావేశం ఏర్పాటు చేసి సంఘం సభ్యులు చర్చించారు. పద్మశాలీలందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.

కేఎంసీకి పార్థివదేహం అప్పగింత

వరంగల్ చౌరస్తా, నవంబర్ 20: హనుమకొండ కాకతీయ కాలనీకి చెందిన కోక వీరరత్నమాల(92) అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యుల అంగీకారంతో తెలంగాణ నేత్ర, అవయవ, శరీరదాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో పార్థివదేహాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అప్పగించారు.

చౌటపల్లిలో పశుగ్రాసం దగ్ధం

పర్వతగిరి, నవంబర్ 20: వరిగడ్డి దగ్ధమైన ఘటన మండలంలోని చౌటపల్లిలో బుధవారం జరిగింది. రైతు నీలం వెంకయ్య పశుగ్రాసం కోసం వరిగడ్డిని నిల్వ చేశాడు. ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని దగ్ధమైంది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు.

పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి
- ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

పోచమ్మమైదాన్, నవంబర్ 20: విద్యార్థులు చదువుతోపాటు గ్రంథాలయాల్లో పుస్తకాలు చదవడం అభిరుచిగా మార్చుకోవాలని అడిషనల్ కలెక్టర్ ఎం.విజయలక్ష్మి అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదువుకోవాలని సూచించారు. అలాగే, గ్రంథాలయాల్లో లభించే వివిధ రకాల పుస్తకాలను క్షుణ్ణంగా చదివి, విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ పుస్తకాలను ఎక్కువగా చదవడం అలవాటు చేసుకోవాలని కోరారు. జిల్లా గ్రంథాలయ ఇన్‌చార్జి సెక్రటరీ శశిజాదేవి మాట్లాడుతూ గ్రంథాలయ సేవలు విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో వరంగల్ ఎంఈవో గంప అశోక్‌కుమార్, లైబ్రేరియన్లు మేకల చిన్నబాబు, పద్మారావు, రాంచందర్, రాజమౌళి, విశ్వనాథం, ఉపాధ్యాయులు డాక్టర్ ఠయ్యాల శ్రీధరాచార్యులు, శ్రీనివాస్, గ్రంథాలయ సిబ్బంది రజిత, లలిత, లక్ష్మి పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

సీకేఎంలో వ్యాసచరన పోటీలు

గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా వరంగల్ దేశాయిపేటలోని సీకేఎం ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శశిధర్‌రావు, వైఎస్ ప్రిన్సిపాల్ ధర్మారెడ్డి, గ్రంథపాలకులు ఎస్.అనిల్‌కుమార్, డాక్టర్ వర ప్రసాద్, కెప్టెన్ సతీశ్‌కుమార్, శ్రీనివాస్, స్రవంతి, సుమన్, వేణుగోపాల్, జ్యోతి, జయంతి, మమత, అభినేష్, జ్ఞానేశ్వర పాషా పాల్గొన్నారు.

చలికాలం వ్యాధులపై జాగ్రత్తలు అవసరం

డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు

రాయపర్తి పీహెచ్‌సీలో రిజిస్టర్లను తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో సాంబశివరావు

రాయపర్తి, నవంబర్ 20: చలికాలంలో వచ్చే వ్యాధులపై ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు కోరారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ప్రధానంగా పిల్లలు, వృద్ధులకు న్యుమోనియా, దగ్గు, జ్వరం, ముక్కు కారడం, ఆస్తమా సంబంధించిన వ్యాధులు ఇబ్బందులకు గురి చేస్తాయన్నారు. గుండెపోటు కూడా వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. అనంతరం మైలారం, పెర్కవేడులోని పల్లె దవాఖానలను సందర్శించి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట వర్ధన్నపేట డిప్యూటీ డీఎంహెచ్‌వో మోహన్‌సింగ్, వైద్యులు సృజన్‌కుమార్, సురేశ్‌కుమార్, ఈదురు అనిల్‌కుమార్, సిబ్బంది మధ్యాస్‌రెడ్డి, రత్నప్రభ, అస్గర్ అలీ ఉన్నారు.

పిల్లల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

చెన్నారావుపేట/ఖానాపురం: పిల్లలతోపాటు గర్భిణులు, బాలింతల ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటిస్తూ బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్ అన్నారు. మండల వైద్యాధికారి సరోజతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోనాపురంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించారు. వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పిల్లలకు సకాలంలో టీకాలు ఇప్పించి వ్యాధుల బారి నుంచి రక్షించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో భద్రయ్య, విద్యాసాగర్‌రెడ్డి, రవీందర్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే, ఖానాపురం మండలం ఐనపల్లి జ్యోతిభా పూలే గురుకుల పాఠశాలలో పీహెచ్‌సీ వైద్యాధికారి జ్యోతి చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది జ్యోతి, భాస్కర్, ప్రిన్సిపాల్ జయశ్రీ, శిరీష పాల్గొన్నారు.

రాయపర్తి ఎస్‌బీఐలో అధికారుల తనిఖీలు

ఎస్‌బీఐ బ్రాంచ్‌ని పరిశీలిస్తున్న వరంగల్ సీపీ

రాయపర్తి, నవంబర్ 20: మండలకేంద్రంలోని ఎస్‌బీఐలో జరిగిన దొంగతం కేసును ఛేదించేందుకు అధికారుల బృందంతోపాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. బుధవారం బ్రాంచ్‌ని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రాష్ట్ర, మల్టీజోన్, జోన్, రీజనల్, జిల్లాస్థాయి అధికారుల బృందాలు వేర్వేరుగా బ్యాంకును సందర్శించి బ్యాంకులో చోరీకి గురైన సొత్తు, బంగారం, బరువు వివరాలతోపాటు బాధితుల జాబితాను తయారు చేయిస్తున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, వెస్ట్‌జోన్, ఈస్ట్‌జోన్, సెంట్రల్ జోన్, సైబర్ క్రైమ్స్ డీసీపీలు రాజమహేంద్రనాయక్, రవీందర్, మహ్మద్ సలీ మాతోపాటు వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య తమ బలగాలు, క్లూస్ టీం సభ్యులతో బ్యాంకు, బ్యాంకులోని పరిసరాలు, దొంగతనం జరిగిన సేఫ్టీ రూం, లాకర్లు, బ్యాంక్ ఆవరణ, బ్యాంక్ నలువైపులా ఉన్న ఖాళీ ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రాయపర్తి, వర్ధన్నపేట, జఫర్‌గఢ్ ఎస్సైలు కొంగ శ్రవణ్‌కుమార్, మేరుగు రాజు, రామ్‌చరణ్ సారథ్యంలో పోలీసులు బ్యాంకు వద్ద గస్తీలు ఏర్పాటు చేశారు.

'తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి'

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉద్యమకారులు

నర్సంపేట, నవంబర్ 20: తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, నెలకు రూ. 25 వేల పింఛన్ ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ నిర్వహించనున్న పాదయాత్ర పోస్టర్లను బుధవారం నర్సంపేటలో ఆవిష్కరించారు. ఈ నెల 27, 28న కరీంనగర్ నుంచి వేములవాడ వరకు నిర్వహించనున్న పాదయాత్రలో ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ బొట్ల పవన్, రాజు, అజయ్, జైపాల్‌రెడ్డి, రాంబాబు, మహేందర్, రాంబాబు, చక్రపాణి పాల్గొన్నారు.

కొండ చిలువను చూపుతున్న మత్స్యకారులు

మత్స్యకారులకు చిక్కిన కొండ చిలువ

నల్లబెల్లి, నవంబర్ 20: మత్స్యకారుల వలకు భారీ కొండ చిలువ చిక్కింది. మండలకేంద్రంలోని మద్దెలవాగులోకి బుధవారం మండలకేంద్రానికి చెందిన కొంతమంది మత్స్యకారులు చేపల వేటకు వెళ్లారు. వలతో చేపలు పడుతుండగా భారీ కొండ చిలువ వలకు చిక్కింది. దాన్ని బయటకు తీసి ఫారెస్టు అధికారులకు అప్పగించారు.

నిండుగా ప్రవహిస్తున్న సంగెం కాల్వ

పాకాల తూములను మూసి వేయరూ..

ఖానాపురం, నవంబర్ 20: పంట కాల్వల నిండా సాగునీరు ప్రవహిస్తుండడంతో కోతకు వచ్చిన పంట పొలాలన్నీ తడిసిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పాకాల ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధరావుపేట శివారు సంగెం కాల్వ పారకంలోని రైతులు సుధాకర్, ఎల్లయ్య బుధవారం మాట్లాడుతూ పాకాల ఆయకట్టులో వారం రోజులుగా కోతలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. సంగెం కాల్వ నిండా నీరు ప్రవహిస్తుండడంతో సమీప పొలాలు తడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి తూములను మూసివేయాలని కోరారు.

కోరం లేక అవిశ్వాస తీర్మానం రద్దు

పర్వతగిరి, నవంబర్ 20: చౌటపెల్లి పీఏసీఎస్‌లో పది మంది డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం కోరం లేక రద్దయినట్లు డీసీవో నీరజ తెలిపారు. సొసైటీలో అవిశ్వాస తీర్మానంపై బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. మొత్తం 13 మంది డైరెక్టర్లకు ఏడుగురే హాజరయ్యారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాలంటే తొమ్మిది మంది హాజరు కావాలని, సరిపడా కోరం లేక రద్దు చేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

లోతుకుంటలో ఉద్యోగి ఆత్మహత్య

సునీల్(ఫైల్)

పోచమ్మమైదాన్, నవంబర్ 20: వరంగల్ 21వ డివిజన్ తిలక్‌రోడ్డులోని లోతుకుంటలో ఉద్యోగి తూడి సునీల్(36) బుధవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన మిషన్ భగీరథలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. భార్య దివ్యతోపాటు ఆమె తరపు బంధువుల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి తల్లి తూడి రాధ ఫిర్యాదు చేసింది. ఏడేళ్ల క్రితం సునీల్‌కు దివ్యతో వివాహం జరిగింది. వారికి ఆరేళ్ల కుమార్తె ఉంది. దివ్య ప్రస్తుతం మిల్స్‌కాలనీలోని తన తల్లిగారింట్లో ఉంటూ మహిళా పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టింది. కోర్టులో మెయింటెనెన్స్‌కు కూడా పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.

ఆయుర్వేద వైద